చలో నల్లగొండ సభలో మన నేతలు

కృష్ణా జలాలపై కాంగ్రెస్ సర్కారు తీరును ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఉమ్మడి నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాల నుంచే కాకుండా రాష్ట్ర నలుమూలల నుంచి రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు, మహిళలు, యువత భారీ ఎత్తున తరలివచ్చారు. సభా ప్రాంగణానికి హెలికాప్టర్‌లో చేరుకున్న ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బీఆర్ఎస్ జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మాటామంత్రి

హెలికాప్టర్ దిగి వస్తున్న కేసీఆర్‌కు నమస్కరిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న గుత్తా అమిత్‌రెడ్డి

సభా వేదికపై మాజీ ఎమ్మెల్యేలు భూపాల్‌రెడ్డి, భాస్కర్‌రావు, రవీంద్రకుమార్, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు

సభలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్

సభా వేదికపై మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, నాయకులు పాల్వాయి స్రవంతి, మల్లికార్జున్‌రెడ్డి, మాలె శరణ్యారెడ్డి, గొంగిడి మహేందర్‌రెడ్డి, తక్కెళ్లపల్లి, వైవీ, తేరా చిన్నపరెడ్డి, చాడ కిషన్‌రెడ్డి


బిల్డింగ్ ఎక్కి కేసీఆర్ ప్రసంగం వింటున్న జనం

సేఫ్టీ రెయిలింగ్‌ను ఢీ కొట్టిన కారు

- నలుగురికి తీవ్రగాయాలు

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి13 : కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న సేఫ్టీ రెయిలింగ్‌ను ఢీ కొనడంతో అందులో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై కిష్టాపురం గ్రామ శివారులో మంగళవారం జరిగింది. రూరల్ ఎస్ఐ సతీశ్ వర్మ తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలానికి చెందిన కొమరవెల్లి మహేందర్‌రెడ్డి కుటుంబం హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో నివాసం ఉంటున్నది. చెన్నైలోబంధువులు వివాహానికి వెళ్లి తిరుగు ప్రయాణమయ్యారు. సోమవారం రాత్రి కారులో కుటుంబ సభ్యులతో హైదరాబాద్‌కు బయల్దేరారు. ఈక్రమంలో కిష్టాపురం రాగానే కారు అదుపు తప్పి రోడ్డు వెంట భద్రత పిల్లర్లను ఢీకొని రోడ్డు పక్కన గుంతలోకి వెళ్లింది. దీనితో కారులో ప్రయాణిస్తున్న మహేందర్‌రెడ్డి ఆయన భార్య భవ్య, కుమారులు శ్రీనిష్‌రెడ్డి, రివాన్‌రెడ్డి, సమీప బంధువు ఎం.మల్లారెడ్డి కి తీవ్రగాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన కిష్టాపురం గ్రామస్తులు 108కి సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రులను మిర్యాలగూడ ప్రాంతీయ దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి13 : వరంగల్ జాతీయ రహదారిపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం నుజ్జునుజ్జుగా పడి ఉంది. మంగళవారం తెల్లవారుజామున 3:30 గంటల సమయంలో యాదగిరిగుట్ట మండలం బాహుపేట-తాళ్లగూడెం మధ్యలో ఎన్‌హెచ్-163పై గుర్తుతెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మృతిచెంది ఉంటాడని యాదగిరిగుట్ట సీఐ రమేశ్ తెలిపారు. ఘటనాస్థలికి చేరుకున్న ఆయన విచారణ చేపట్టారు. మృతదేహానికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో వివరాలు తెలియలేదు. ఏదైనా వాహనం ఢీకొట్టిందా? లేక ఎవరైనా చంపి పడేశారా? అన్న కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ రమేశ్ తెలిపారు.

చిన్నఅడిశర్లపల్లి గ్రామం నుంచి సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

అడవిదేవులపల్లి : బంగారికుంటతండాలో జెండా ర్యాలీని ప్రారంభిస్తున్న ట్రైకార్ మాజీ చైర్మన్ రా

హాలియాలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు నోముల భగత్‌కుమార్, జాజుల సురేందర్

నల్లగొండకు తరలిన గులాబీ సైన్యం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 13: కృష్ణా నది జలాల హక్కుల పరిరక్షణ కోసం నల్లగొండ జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా గులాబీ సైన్యం తరలివెళ్లింది. మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆధ్వర్యంలో సుమారు 15వేల మందికిపైగా బీఆర్ఎస్ శ్రేణులు, ఆయకట్టు రైతులు స్వచ్ఛందంగా సభకు తరలివెళ్లారు. పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపు గ్రౌండ్ నుంచి వెయ్యి ద్విచక్ర వాహనాల భారీ ర్యాలీని పటాన్‌చెరువు బీఆర్ఎస్ నేత ఆదర్శరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.

- హాలియా: నల్లగొండలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బహిరంగ సభకు నాగార్జున సాగర్ నియోజకవర్గం నుంచి రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. హాలియాలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నోముల భగత్‌కుమార్, బహిరంగ సభ నియోజకవర్గ కోఆర్డినేటర్ జాజుల సురేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గం నుంచి డీసీఎం, కార్లు, ఆటోలు, బైక్‌లపై సుమారు 15 నుంచి 20 వేల మందిని సభను తరలిస్తున్నట్లు వారు తెలిపారు.
- త్రిపురారం : మండల కేంద్రంలో ట్రైకార్ బ చైర్మన్ ఇస్లావత్ రామచందర్‌నాయక్ జెండా ఊపి నల్లగొండకు వెళ్లే వాహనాల ర్యాలీని ప్రారంభించారు.కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బహునూతల నరేందర్ పాల్గొన్నారు
- కట్టంగూర్: మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు డీసీఎం, టాటా ఏసీ వాహనాల్లో సభకు సభకు వెళ్లారు. తరలివెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యడు ఊట్కూరి ఏడుకొండలు, జడ్పీటీసీ తరాల బలరాములు, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి ఉన్నారు.
- శాలిగౌరారం:మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. వెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, చాడ హతీశ్‌రెడ్డి, కట్టా వెంకట్ రెడ్డి, గుండా శ్రీనివాస్, తాళ్లూరి మురళి, జెర్రిపోతుల చంద్రమౌళి గౌడ్, కొత్త శంకర్‌రెడ్డి, ఏమిరెడ్డి నర్సిరెడ్డి, దాసరి వెంకన్న, పడాల సత్తయ్య, కల్లెట్ల పెల్లి వీరయ్య, వెంకన్న ఉన్నారు.
- కేతేపల్లి: మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. సభకు వెళ్లిన వారిలో పార్టీ మండలాధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మా రం వెంకట్‌రెడ్డి, చిముట వెంకన్నయాదవ్, జడ్పీటీసీ బొప్పని స్వర్ణలత, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రదీప్‌రెడ్డి ఉన్నారు.
- చిట్యాల : నల్లగొండలో నిర్వహించిన సభకు బీఆర్ఎస్ నాయకులు చిట్యాల నుంచి ర్యాలీగా బయల్దేరి వెళ్లారు కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి ,పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదు లు, మాజీ జడ్పీటీసీ రవీందర్ ఉన్నారు.

మిర్యాలగూడలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, పటాన్‌చెరువు బీఆర్ఎస్ నేత ఆదర్శరెడ్డి

దామరచర్ల: కొండ్రపోల్ నుంచి సభకు కార్యకర్తలు, నాయకులతో తరలివెళ్తున్న మిర్యాలగూడ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరం సంపత్

మర్రిగూడ నుంచి నల్లగొండ బహిరంగ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

వ్యవసాయ విద్యార్థుల క్షేత్ర పర్యటన

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 13 : ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు మంగళవారం పట్టణ పరిధిలోని బొమ్మాయిపల్లిలో క్షేత్ర పర్యటన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ వ్యవసాయం కృషి, అనుభవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి పర్యటలనకు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జిట్టా వేణుగోపాల్‌రెడ్డి, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ అనిల్‌కుమార్, శాస్త్రవేత్త మమత, ఏఈఓ అనిల్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

చేనేత వృత్తిలో సాంకేతికను జోడించాలి

- సెంట్రల్ సిల్క్ బోర్డు జోనల్ ఆఫీసర్ ప్రకాశ్‌భట్

చేనేత కార్మికుల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ప్రకాశ్‌భట్

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 13 : సంప్రదాయ చేనేత వృత్తిలో ఆధునిక సాంకేతికను జోడించి వస్త్రాలను నాణ్యవంతంగా రూపొందించాలని సెంట్రల్ సిల్క్ బోర్డు జోనల్ ఆఫీసర్ ప్రకాశ్‌భట్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని కళాపున్నర్వి హ్యాండ్లూమ్ యూనిట్ భవన్‌లో సెంట్రల్ సిల్క్ బోర్డ్ మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ రీజియన్ సిల్క్ టెక్నాలజికల్ రిసెర్చ్ స్టేషన్ సంయుక్త ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు టెక్నాలజీ అభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎలక్ట్రానిక్, ప్రేమ్ మగ్గాల అప్‌గ్రేడేషన్, సబ్సిడీ, ప్రభుత్వ పథకాల గురించి కార్మికులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిక్ జకాత్‌ను వినియోగిస్తే వివిధ రంగుల్లో చీర మార్చుకోవడంతోపాటు తక్కువ ఖర్చుతో వస్త్ర ఉత్పత్తిని పెంచవచ్చన్నారు. కాలానుగునంగా వినియోగదారుల అభిరుచుల మేరకు నూతన డిజైన్లతో వస్త్రాలు తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సెరికల్చర్ డిపార్మెంట్ ఏడీ వీరకుమార్, ధర్మవరం టెక్నికల్ అసిస్టెంట్ అశోక్‌దేశాయ్, సిల్క్ మార్క్ హైదరాబాద్ అధికారి రఘుపతి రాఘవ, మాస్టర్ టెక్నీషియన్ పల్లా మోహన్, కళా పున్నర్వి హ్యాండ్లూమ్ ప్రతినిధులు సాయిని భరత్, భాస్కర్ పాల్గొన్నారు.

రాజాపేట ఇన్‌చార్జి ఎంపీడీగా హరితాదేవి

రాజాపేట, ఫిబ్రవరి 13 : మండల ఇన్‌చార్జి ఎంపీడీఓగా హరితాదేవి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా హరితాదేవిని ఎంఈఓఎఫ్ మండల కన్వీనర్ ఇంజ మహేశ్‌తో పాటు నాయకులు రాంగొల్ల శ్రీనివాస్, సమ్మయ్య సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఖలీల్, జూనియర్ అసిస్టెంట్ అంకూరి విజయ్, సిబ్బంది కవిత, మంగమ్మ పాల్గొన్నారు.

చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ బదిలీ

చౌటుప్పల్, ఫిబ్రవరి 13 : చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి మంగళవారం బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సూర్యాపేట జిల్లా కోదాడ మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్న వెంకటేశ్వరనాయక్ ఇక్కడికి వచ్చారు. భాస్కర్‌రెడ్డి వనపర్తికి వెళ్లినట్లు తెలిసింది.

అంగన్‌వాడీల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

రాజాపేట, ఫిబ్రవరి 13 : అంగన్‌వాడీల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కోరారు. మంగళవారం మండల కేంద్రంలో సీఐటీయూ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16న నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ బూర్గు స్వప్న, భూలక్ష్మి, శోభ, గౌరమ్మ, సరిత, అశోక్, మహేశ్, సుజాత పాల్గొన్నారు.

నేటి నుంచి చెర్వుగట్టు జాతర

నార్కట్‌పల్లి, పిబ్రవరి 13 : ప్రసిద్ధ శైవ క్షేత్రంగా పేరొందిన చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభం కానున్నాయి. ఆరు రోజులపాటు నిర్వహించే ఉత్సవాలకు దేవస్థానం విద్యుత్ వెలుగులతో ఉత్సవ శోభను సంతరించుకున్నది. గట్టుపైనా, కింద ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. గట్టు కింద శివుడి రూపంలో విద్యుత్ వెలుగులతో భారీ కటౌట్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపాలతో అలంకరించిన నంది విగ్రహాలు భక్తులను ఆకట్టుకున్నాయి. గట్టుపై భక్తులకు మౌళిక వసతులు, సదుపాయాలు కల్పించారు. నూతన మరుగుదొడ్లు, మంచినీటి ట్యాంకులు, చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. గుట్టపైకి వెళ్లేందుకు ఇరువైపులా కర్రలతో రెయిలింగ్ కట్టారు. వివిధ జిల్లాల నుంచి ప్రత్యేక బస్సులను నడిపించనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

16న రాత్రి స్వామివారి కల్యాణం

పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మండపం కింద ఏర్పాటు చేసిన కల్యాణ వేదికను రంగులు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం తెల్లవారుజామున స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. స్వామివారి కల్యాణానికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు ప్రభుత్వం తరపున తలంబ్రాల బియ్యం, పట్టు వస్త్రాలు సమర్పించనున్నట్లు ఆలయ ఈఓ నవీన్ తెలిపారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఆర్డీఓ రవి మంగళవారం పరిశీలించారు.

అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్, ఫిబ్రవరి 13 : చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో సీసీరోడ్లు, డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

కార్యక్రమంలో కౌన్సిలర్లు అంతటి విజయలక్ష్మి, పోలోజు వనజ, ఆలె నాగరాజు, కాసర్ల మంజుల, కొయ్యడ సైదులుగౌడ్, సందగళ్ల విజయ, ఉబ్బు వరమ్మ, కామిశెట్టి శైలజ పాల్గొన్నారు.

టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడిగా లవకుమార్

లవకుమార్

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 13 : పోచంపల్లి చేనేత టై అండ్ డై సిల్క్ చీరల ఉత్పత్తిదారుల సంఘం నూతన అధ్యక్షుడిగా భారత లవకుమార్ ఎన్నికయ్యారు. సంఘం మాజీ అధ్యక్షుడు తడక రమేశ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు సీత శ్రీరాములు, చిట్టిపోలు శ్రీనివాస్, బడుగు దానయ్య సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా కర్నాటి బాలరాజు, ఉపాధ్యక్షులుగా ఈపూరి ముత్యాలు , కుడికాల రామనర్సింహ, ప్రధాన కార్యదర్శిగా ముస్కూరి నర్సింహ, సహాయ కార్యదర్శులుగా గంజి బాలరాజు, వనం దశరథ, సీత సుధాకర్, కోశాధికారిగా మంగళపల్లి రమేశ్, సాంస్కృతిక కార్యదర్శిగా భారత రఘుపతి, ఇతర సభ్యులను ఎన్నుకున్నారు.

ఘనంగా ధ్వజారోహణం

ధ్వజారోహణంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి తదితరులు

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 13 : పట్టణంలోని మార్కండేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. విఘ్నేశ్వర పూజ, సస్తీవాచనం, అష్టబలి, బసవ ముద్ద, పుట్ట బంగారం, అంకురార్పణం కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి,శ్రీనివాస్, ఆలయ చైర్మన్ బడుగు చండీకేశ్వర్, ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రుద్ర బాలరాజు, కోశాధికారి మంగళపల్లి రాజారమేశ్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

మోత్కూరు, ఫిబ్రవరి 13 : మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు చెందిన కబడ్డీ క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పూల నాగయ్య మంగళవారం తెలిపారు. ఆలేరులో ఇటీవల జరిగిన జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో మోత్కూరుకు చెందిన సాయి, అడ్డగూడూరుకు చెందిన చేడె నిశాంత్, తలపాక సాత్విక్ ఉత్తమ శ్రేణిలో గెలుపొందినట్లు తెలిపారు.16 సూర్యాపేటలో జరుగనున్న పోటీల్లో వారు పాల్గొంటారని చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PASSPORT MISSING

KARI JEEVANA JYOTHI W/O.MUVVA RAMA RAO, R/o.19-1350, Sunder Nagar Miryalaguda, while I travelling from **jyothi Hospital to Registration Office, I lost my original Passport V5199256** at Sub-Registration Office in Miryalaguda 1 Town Police Limits. If found please contact: +91 9440247560.

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All

ప్లాట్ అమ్మబడును

నల్లగొండ పట్టణంలో సాగర్ హైవేకి అతి దగ్గరగా జూలకంటి ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్ ప్రక్కన వున్న పడమర ఫేస్ 215 చ||గజముల ప్లాట్ అమ్మబడును. సంప్ర||9963729593.
NLG-

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ: 9182777626	నల్లగొండ: 9182777635	దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777196	చౌటుప్పల్: 9182777638